ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం, శత్రుత్వ ధోరణి హింస లేని వాతావరణంలో మాత్రమే భారత్ తో పాకిస్థాన్ సంబంధాలు ముందుకు సాగగలవని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు స్పష్టం చేశారు.

2. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు, అంతరాయాల మధ్య కూడా పార్లమెంటు ఉభయ సభలు సజావుగా సాగుతున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

3. భారతీయ రైల్వే ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, సగటున కేవలం 0.0008 శాతం మాత్రమే ఆహార నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

4. కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో భారత షట్లర్లు రక్షిత రామ్రాజ్, అస్మిత చలిహా సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు.

-------------------------

**LS JAISHANKAR PAK**

ఉగ్రవాదం, శత్రుత్వ ధోరణి హింస లేని వాతావరణంలో మాత్రమే భారత్ తో పాకిస్థాన్ భారతదేశ సంబంధాలు ముందుకు సాగగలవని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు స్పష్టం చేశారు. లోకసభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో డాక్టర్ జైశంకర్, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాద విధానాన్ని భారతదేశానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానంగా ఉపయోగించే

పద్ధతిని కొనసాగిస్తోందని అన్నారు. పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌కు అత్యంత ప్రాధాన్యత కలిగిన దేశం హోటాను భారత్ ఉపసంహరించుకుందని, పాకిస్థాన్ నుండి ఉద్భవించిన లేదా అక్కడి నుండి ఎగుమతి చేసిన అన్ని వస్తువులపై కస్టమ్స్ డ్యూటీని 200 శాతానికి పెంచిందని మంత్రి చెప్పారు. పుల్వామా ఉగ్రదాడిని అనుసరించి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, అట్టారీ చెక్‌పోస్ట్‌ను మూసివేయడం, వీసాలను పరిమితం చేయడం ఆయా రాయబార కార్యాలయాలలో దౌత్యపరమైన అధికారిక ఉనికిని తగ్గించడం వంటి అనేక దౌత్యపరమైన చర్యలను భారత్ తీసుకుంది. పాకిస్థాన్ పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య కూడా చేపట్టామని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశం పాకిస్థాన్ పరస్పరం తమ రాజధానులలో మాత్రమే తమ దౌత్య కార్యాలయాలను నిర్వహిస్తున్నాయని విదేశాంగ మంత్రి తెలిపారు. డీజీఎంఓ స్థాయి చర్చలు, బాలిస్టిక్ క్షిపణుల విమాన పరీక్షల ముందస్తు నోటిఫికేషన్ మార్పిడి, అణు స్థాపనాల జాబితా మార్పిడి ఒకరి కస్టడీలో మరొకరి ఖైదీల జాబితా మార్పిడి వంటి చర్యలను మాత్రం ఇరువర్గాలు కొనసాగిస్తున్నాయి.

**NSD**

---------------------------

**LS INDIA UNSC**

యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించే విషయమై, స్పష్టమైన నిర్ణీత ఫయదువులు, మైలురాళ్లతో కూడిన టెక్స్ట్ ఆధారిత చర్చలను త్వరగా ప్రారంభించాలని మన దేశం డిమాండ్ చేస్తోందని ప్రభుత్వం ఈరోజు తెలిపింది. లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ, భద్రతా మండలిలో శాశ్వత, తాత్కాలిక వర్గాలు రెండింటిని విస్తరించాల్సిన అవసరాన్ని, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రాధాన్యతనిస్తూ మెరుగైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని భారత్ గట్టిగా చెబుతోందని అన్నారు. UNSCలోని ఐదు శాశ్వత సభ్య దేశాలతో సహా వివిధ దేశాలతో, అత్యున్నత స్థాయిలతో సహా వివిధ స్థాయిలలో ద్విపాక్షికంగా బహుపాక్షికంగా భారతదేశానికి శాశ్వత సభ్యత్వం అంశాన్ని విదేశాంగ

మంత్రిత్వ శాఖ ప్రస్తావించింది. సమకాలీన ప్రపంచ వాస్తవాలను ప్రతిబింబించే సంస్కరించిన విస్తరించిన UNSCలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండటానికి కావలసిన అన్ని అర్హతలు భారతదేశానికి ఉన్నాయని ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోందని సింగ్ చెప్పారు.

**NSD**

---------------------------

**FUR REV MEA- BRIEFING**

ప్రతిపాదిత విదేశీ విరాళాల సవరణ బిల్లుపై అమెరికా చట్టసభ సభ్యుడు ఒకరు లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ తిరస్కరించింది. దీనికి సంబంధించి పార్లమెంటు నిర్ణయాలు తీసుకుంటుందని, శాసనపరమైన విషయాలు తమ అంతర్గత విషయాలని స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని తెలిపారు. విదేశీ నిధుల ప్రవాహాన్ని నియంత్రించే దేశాలు అమెరికాతో సహా అనేక దేశాలు ఉన్నాయని రణ్‌ధీర్ జైస్వాల్ ఎత్తిచూపారు. భారతీయ నౌకలు నావికుల భద్రత, రక్షణ విషయానికి వస్తే, ఢిల్లీ దీనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ రాయబార కార్యాలయాలన్నీ షిప్పింగ్ మంత్రిత్వ శాఖతో ఆయా దేశాల సముద్ర అధికార యంత్రాంగంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన తెలిపారు. ఎవరికైనా సహాయం కావాలంటే వారు సంప్రదించడానికి వీలుగా 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్‌లు నడుపుతున్నారని చెప్పారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా విలేకరుల సమావేశంపై వచ్చిన ప్రశ్నకు సమాధానంగా, రణ్‌ధీర్ జైస్వాల్ పునరుద్ఘాటించారు..

**S/B – RANDHIR JAISWAL**

నిన్న రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణ గురించి ప్రస్తావిస్తూ, పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితి పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించినట్లు MEA ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్ వైపు నుంచే ఈ ఫోన్ కాల్ వచ్చిందని ఆయన తెలిపారు. ఆ దేశంతో భారతదేశానికి ప్రత్యేక వ్యూహాత్మక

భాగస్వామ్యం ఉందని ఆయన చెప్పారు. ఇద్దరు నాయకుల మధ్య జరిగిన సంభాషణలో వివిధ రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించినట్లు ప్రతినిధి తెలిపారు.

**NSD**

---------------------------

**RIJIJU - PARL REAX**

ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు, అంతరాయాల మధ్య కూడా పార్లమెంటు ఉభయ సభలు సజావుగా సాగుతున్నాయని, శాసనసభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడిన రిజిజు, ఈరోజు లోక్‌సభలో ఎంఎస్ఎంఈ బిల్లు ఆమోదం పొందిందని చెప్పారు. కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీల నిరసనలు, నినాదాల హోరు కారణంగా ఉభయ సభలలో చర్చలు పరిమితం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రత్యేక సమావేశం ద్వారా వర్షాకాల సమావేశాలను పొడిగించే ఎలాంటి ప్రతిపాదన లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంపై స్పందిస్తూ, చైర్మన్ అనుమతితో నిర్దిష్ట అంశంపై ఏ మంత్రి సమాధానం ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందని శ్రీ రిజిజు తెలిపారు.

**NSD**

---------------------------

**LS - RAILWAY - FOOD QUALITY**

భారతీయ రైల్వే ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, సగటున కేవలం 0.0008 శాతం మాత్రమే ఆహార నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ, గడచిన మూడేళ్లలో ఐఆర్‌సీటీసీ కల్తీ నివారణకు తగిన చర్యలు తీసుకుందని ఆయన వెల్లడించారు. ఆహార నాణ్యత పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘించినందుకు ఐదు కోట్ల రూపాయలకు పైగా జరిమానాలు విధించడం, 54 షోకాజ్ నోటీసులు జారీ చేయడం, ఆరు కాంట్రాక్టులను రద్దు చేయడంతో పాటు లైసెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం వంటి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నాణ్యత, పరిశుభ్రత,

భద్రత నిబంధనల పాటను నిర్ధారించడానికి రైల్వే, ఐఆర్‌సీటీసీ అధికారులు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లతో క్రమం తప్పకుండా, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆహార తయారీని రియల్ టైమ్‌లో మెరుగ్గా పర్యవేక్షించడానికి బేస్ కిచెన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వైష్ణవ్ వెల్లడించారు.

**NSD**

---------------------------

**GeM - TEN YEARS**

భారత ప్రభుత్వ జాతీయ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన గవర్నమెంట్ ఇ-మార్కెట్‌ప్లేస్ గత పదేళ్లలో 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా సంచిత స్థూల సరుకుల విలువను సాధించింది. సాంకేతికత, పారదర్శకత, సామర్థ్యం మంచి పాలన ద్వారా పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌ను మార్చడానికి GeM ఆగస్టు 9, 2016న ప్రారంభించారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, GeM సీఈఓ మిహిర్ కుమార్, GeM వ్యాపారం 2016-17లో 422 కోట్ల రూపాయల నుండి ఇప్పుడు 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెరిగిందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో GeM భారతదేశ డిజిటల్ పాలన పర్యావరణ వ్యవస్థకు మూలస్తంభంగా అవతరించిందని ఆయన అన్నారు. ఐఐటీ ఢిల్లీ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇండియా మార్ట్ వంటి ఇతర ఇ-మార్కెట్‌ప్లేస్‌లతో పోలిస్తే GeMలో విక్రయించే వస్తువులలో 74 శాతం వస్తువులు చౌకగా ఉన్నాయని మిహిర్ కుమార్ తెలిపారు.

**NSD**

---------------------------

**EVE KERALAM RAIN**

కేరళలోని నాలుగు ఉత్తర జిల్లాలకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ **రెడ్ అలర్ట్** జారీ చేయబడింది. మధ్యాహ్నం వరకు ఆరెంజ్ అలర్ట్‌లో ఉన్న **కోజికోడ్, కన్నూర్, వాయనాడ్ కాసర్‌గోడ్** జిల్లాలను ఇప్పుడు రెడ్ అలర్ట్‌కు మార్చారు. మరికొన్ని ప్రాంతాలలో వేరువేరుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా

వేస్తూ మరో నాలుగు జిల్లాలకు **ఆరెంజ్ అలర్ట్** కొనసాగుతోంది. అలాగే, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మిగిలిన ఆరు జిల్లాలకు **యెల్లో అలర్ట్** ప్రకటించారు.

**NSD**

---------------------------

**EVE KOREA MASTERS BADMINTON**

కొరియా మాస్టర్స్ టోర్నమెంట్‌లో భాగంగా అసాన్‌లో జరుగుతున్న మహిళల సింగిల్స్ విభాగంలో భారత షట్లర్లు రక్షిత రామ్రాజ్, అస్మిత చలిహా సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు. నేడు జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో రక్షిత 18-21, 21-19, 21-18 తేడాతో తోటి భారత క్రీడాకారిణి తన్వీ శర్మను ఓడించింది. రేపు జరగనున్న సెమీఫైనల్‌లో అస్మిత, రక్షిత తలపడనున్నారు. ఇదిలా ఉండగా, పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో పృథ్వీ కృష్ణమూర్తి రాయ్, కృష్ణ ప్రసాద్ గరగ జోడి మలేషియాకు చెందిన ప్రత్యర్థుల చేతిలో ఓడిపోవడంతో భారత్ పోటీ ముగిసింది.

**NSD**

---------------------------

**LS JAISHANKAR PAK:** External Affairs Minister Dr. S Jaishankar today said that India's relations with Pakistan can only move ahead in an environment free of terror, hostility and violence. In a written reply in Lok Sabha, Dr Jaishankar said that Pakistan continues to follow the policy of cross-border terrorism and using terrorism as an instrument of state policy against India. The Minister said that India withdrew Most Favoured Nation (MFN) Status to Pakistan, and hiked customs duty on all goods originating in or exported from Pakistan to 200 percent after the Pulwama terror attack. India took a number of diplomatic steps, including holding Indus Waters Treaty in abeyance, closing Attari check-post, restricting visas, and downsizing diplomatic and official presence at the respective Missions following Pulwama terror attack. Dr Jaishankar stated that military action targeting terrorist infrastructure in Pakistan and Pakistan-occupied Jammu and Kashmir was also undertaken. The External Affairs Minister informed that at present, India and Pakistan maintain their respective diplomatic Missions in each other's capital. Both sides continue to have functional

engagements, including DGMO-level talks, exchange of pre-notification of flight testing of ballistic missiles, exchange of list of nuclear installations, and exchange of list of prisoners in each other's custody.

**LS INDIA UNSC:** The Government today said India has been advocating for early commencement of text-based negotiations with clearly laid out timelines and milestones regarding permanent membership for India in an expanded United Nations Security Council (UNSC). In a written reply in Lok Sabha, Minister of State for External Affairs Kirti Vardhan Singh today said that India consistently highlights the need for expanding both permanent and non-permanent categories in UNSC and greater representation of the developing countries, with emphasis on the Global South. The External Affairs Ministry has taken up the matter of permanent membership for India both bilaterally and multilaterally at various levels, including at the highest levels. The MoS said that Ministry's engagements in this regard cover various countries, including all five permanent members of the UNSC. Mr Singh said that the government strongly believes that India has all the credentials to be a permanent member of a reformed and expanded UNSC that reflects contemporary global realities.

**FUR REV MEA- BRIEFING:** India has rejected the objections raised by a US lawmaker on the proposed Foreign Contribution (Regulation) Amendment Bill saying that its legislative matters are its internal affairs in which the decisions are taken by the Parliament. External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said this during media briefing in New Delhi while replying to a question in this regard. Mr Jaiswal pointed out that there are several nations including the US which regulate the flow of foreign funds. **(BYTE- JAISWAL) On safety and security of Indian vessels and seafarers, Mr Jaiswal said, New Delhi attaches high priority to the issue.** On **last night's** telephonic conversation between Prime Minister Narendra Modi and Israeli Prime Minister Benjamin Netanyahu, the MEA spokesperson said both leaders discussed the ongoing situation and developments in West Asia. He added that the call was made from the **Israeli** side. He **added that** India has Special Strategic Partnership with the country. **The spokesperson said that during the**

**conversation between the two leaders, strengthening the cooperation across various sectors was discussed.**

**RIJIJU - PARL REAX:** Union Parliamentary Affairs Minister Kiren Rijiju has said that both Houses of Parliament are functioning and legislative business is being carried out despite disruptions by Opposition members. Talking to reporters at Parliament premises, Mr. Rijiju said the Lok Sabha has passed the MSME Bill today. He said discussions have been limited in both the houses due to repeated commotion and slogan-shouting by Congress and other Opposition parties. The Minister also clarified that there is no proposal for extending the Monsoon Session through a special session at present. On demands by the Opposition for Union Home Minister Amit Shah to speak in the House, Mr. Rijiju said the government decides which Minister will respond to a particular issue, with the approval of the Chair.

**LS - RAILWAY - FOOD QUALITY:** Indian Railways serves about 58 crore meals every year, and only 0.0008 per cent of food quality-related complaints are received on an average. In a written reply to a question in Lok Sabha, Railways Minister Ashwini Vaishnaw said that during the last three years appropriate penal actions have been taken by IRCTC in this regard. He informed that these actions included the imposition of fines amounting to over five crore rupees, the issuance of 54 show-cause notices, and the termination of six contracts, along with the debarment of licensees for violations of food quality and hygiene. The Minister informed that regular and surprise inspections are conducted by Railway, IRCTC officials, including Food Safety Officers, to ensure quality, hygiene, safety and regulatory compliance. Mr Vaishnaw informed that CCTV Cameras have been installed in Base Kitchens for real-time and better monitoring of food preparation.

**GeM - TEN YEARS:** India's national public procurement platform, Government e-Marketplace (GeM) has achieved a cumulative Gross Merchandise Value of over 20 lakh crore rupees in the last ten years. GeM was launched on 9th August 2016 to transform public procurement through

technology, transparency, efficiency and good governance. Addressing a press conference in New Delhi, GeM CEO Mihir Kumar said that the GeMs business has grown from 422 crore rupees in 2016-17 to over twenty lakh crore rupees now. He said that over the past decade, GeM has emerged as a cornerstone of India's digital governance ecosystem. Mr Kumar informed that according to a study done by IIT Delhi, the items sold on GeM was cheaper on 74 per cent items in comparison with other e marketplace like Amazon, Flipkart and India Mart.

**EVE KERALAM RAIN:** Red alert indicating extremely heavy rainfall has been issued for four northern districts of Keralam. Kozhikode, Kannur, Wayanad, and Kasaragod, which were under Orange alert until the afternoon, have now been upgraded to a red alert. Orange alert, predicting isolated very heavy rainfall, remains in force for four other districts. Yellow alert, forecasting isolated heavy rainfall, has been declared for the remaining six districts.

**EVE KOREA MASTERS BADMINTON:** In Badminton, Indian shuttlers Rakshitha Ramraj and Ashmita Chaliha have entered the women's singles semi-finals of the Korea Masters in Asan. Rakshitha defeated compatriot Tanvi Sharma 18-21, 21-19, 21-18 in the quarterfinal match today. Ashmita and Rakshitha will face each other in the semifinal tomorrow. Meanwhile, India's men's doubles campaign came to an end after Pruthvi Krishnamurthy Roy and Krishna Prasad Garaga lost to the Malaysian duo of Man Wei Chong and Soh Wooi Yik in the quarter final.